


2015 జనవరి 14

## ఇంద్ర సభ లో ఒక ఫరిస్తా

### స్మృతికి రావలసిన మొదటి విషయము

నేను నా కళ్ళు తెరిచిన మొదటి క్షణం, నేను ఒక ఆత్మ అని భావిస్తాను: నేను మధురమైన ఇంటి నుంచి, ఈ ప్రపంచానికి ప్రకాశం యొక్క వెలుగులు ఇవ్వడానికి వచ్చాను.

### నేను ఎవరు?

నేను పరిస్తాన్ లోని ఇంద్రసభలో ఒక ఫరిస్తాను. నేను ఆత్మిక జ్యోతి అనే రెక్కలు కట్టుకొని ఎల్లప్పుడూ ఎగిరే ఫరిస్తాను.

### నేను ఎవరికి చెందుతాను?

బాబా తో ఆత్మ యొక్క సంభాషణ:

మధురమైన బాబా.. గుడ్ మోర్నింగ్..

బాబా.. ఏదైతే జ్ఞానం మరియు యోగం యొక్క రెక్కలు ఇచ్చారో, వాటి ద్వారా నాకు బలం లభిస్తుంది. ఎక్కువ ఎత్తులో ఎగరడానికి, నాకు పాత ప్రపంచం మరియు దేహం యొక్క సంబంధాల నుంచి అతీతంగా అవ్వాలని తెలుసు.

అత్మలో బాబా యొక్క సంభాషణ:

మధురమైన పిల్లవాడా..లేచి నాతో కుర్చో...

ఇది సాధారణ సభ కాదు. ఇది ఫరిస్థాల యొక్క అపూర్వమైన సభ. నేను జ్ఞాన వర్షం కురిపించడం వలన ముళ్ళ అడవి కూడా పూల తోటలా తయారవుతుంది. ఇంద్రుని రాజ్యంలో కేవలం ఫరిస్తాలే నివాసం ఉంటారు. ఫరిస్తాలు దేహాబిమానం యొక్క దుర్గందాన్ని, పూల తోట యొక్క సువాసనగా

పరివర్తన చేస్తారు. నీవు ఒక్క సెకండ్ లో, నీ స్వస్వరూపంలో స్థితమై ఈ ముళ్ళ అడవి నుండి నీ వాస్తవిక ఇంటికి వెళ్ళగలవా? ఒక్క సెకండ్ లో మధురమైన ఇంటికి చేరుకునే ఆత్మిక డ్రిల్ చెయ్యి.

ప్రేరణ పొందుట:

నా మనస్సులో భౌతిక ఆలోచలను తీసివేసి.. మనస్సును శాంతి సాగరుడైన.. బాబా మీద ఏకాగ్రం చేస్తాను... బాబా నుంచి సేవ కొరకు పవిత్రమైన, ప్రేరణ కలిగించే సంకల్పాలను పొందుతున్నాను.

బాబా నుంచి వరదానములను పొందుట:

సూక్ష్మ వతనంలో నా ఫరిస్తా స్వరూపాన్ని ధారణ చేస్తున్నాను.. బాబా యొక్క ప్రియమైన, పవిత్రమైన మరియు శక్తివంతమైన దృష్టి ద్వారా బాబా నాకు వరదానాలు ఇస్తున్నారు.

నీవు స్వకళ్యాణం ద్వారా పరమాత్మ వెలుగులో ప్రకాశిస్తున్నావు. ఈ కారణంగా నీవు అధైర్యంలో ఉన్న ఆత్మల జబ్బుని దూరం చేస్తున్నావు. నీవు ఉదాహరణగా తయారయ్యి ఆత్మలలో నిశ్చయము అనే నీటిని పోస్తున్నావు. దీనితో వారు కూడా ఉన్నతంగా ఎగరడానికి ప్రేరణ లభిస్తుంది.

బేహద్ సూక్ష సేవ (చివరి 15 నిమిషాలు..)

నేను పై వరదానాన్ని దాతగా అయ్యి ఈ ప్రపంచానికి ఇస్తున్నాను. నేను ఈ వరదానాన్ని బాబా నుంచి తీసుకుని ఈ మొత్తం ప్రపంచానికి నా శుభ సంకల్పాలతో బహుమతి రూపములో ఇస్తున్నాను... నా ఫరిస్తా స్వరూపంలో ఈ భూప్రపంచాన్ని చుట్టి వస్తూ అత్మలందరికి ఈ వరదానాన్ని ఇస్తున్నాను.

నిద్రకు ఉపక్రమించే ముందు:

నేను శబ్దానికి అతీతమైన స్తితిలో స్తితమౌతున్నాను. ఈ రోజు నేను మానసికంగా కాని, భౌతికంగా కాని ఎవరికీ ఆకర్షితం కాలేదు కదా అని పరిశీలించుకుంటున్నాను. నేను ఎవరితోనైన అగౌరవంగా ప్రవర్తించానా? అని చెక్ చేసుకుంటున్నాను. ఒక వేళ అలా చేసి వుంటే బాబాకి చెబుతున్నాను. ఏవైనా భౌతిక ఆకర్షణలకు లేదా స్వార్థ ప్రయోజనాలకు లోను కాలేదు కదా? ఈ రోజు నేను చేసిన కర్మలను చార్ట్ లో రాసి 30 నిమిషాల యోగం ద్వారా ఆ కర్మల యొక్క ప్రభావాన్ని తొలగిస్తున్నాను. నేను శుద్ధమైన మరియు నిర్మలమైన హృదయంతో నిద్రిస్తాను.